హదీసు 25 الحديث

# 'జిక్ర్' యొక్క ఘనత

عَنْ أَبِي ذَرٍّ (رضي الله عنه) "أَنَّ نَاسًا مِنْ أَصْحَابِ النَّبِيِّ (صلى الله عليه وسلم) قَالُوا لِلنَّبِيِّ (صلى الله عليه وسلم) يَا رَسُولَ اللَّهِ ذَهَبَ أَهْلُ الدُّثُورِ بِالْأُجُورِ؛ يُصَلُّونَ كَمَا نُصَلِّي، وَيَصُومُونَ كَمَا نَصُومُ، وَيَتَصَدَّقُونَ بِفُضُولِ أَمْوَالِهِمْ. قَالَ: أَوَلَيْسَ قَدْ جَعَلَ اللَّهُ لَكُمْ مَا تَصَّدَّقُونَ؟ إنَّ بِكُلِّ تَسْبِيحَةٍ صَدَقَةً، وَكُلِّ تَكْبِيرَةٍ صَدَقَةً، وَكُلِّ تَحْمِيدَةٍ صَدَقَةً، وَكُلِّ تَهْلِيلَةٍ صَدَقَةً، وَأَمْرٌ بِالْمَعْرُوفِ صَدَقَةٌ، وَنَهْيٌ عَنْ مُنْكَرٍ صَدَقَةٌ، وَفِي بُضْعِ أَحَدِكُمْ صَدَقَةٌ. قَالُوا: يَا رَسُولَ اللَّهِ أَيَأْتِي أَحَدُنَا شَهْوَتَهُ وَيَكُونُ لَهُ فِيهَا أَجْرٌ؟ قَالَ: أَرَأَيْتُمْ لَوْ وَضَعَهَا فِي الْحَرَامِ أَكَانَ عَلَيْهِ فِيهَا وِزْرٌ؟ فَكَذَلِكَ إذَا وَضَعَهَا فِي الْحَلَالِ، كَانَ لَهُ أَجْرٌ".

رَوَاهُ مُسْلِمٌ [رقم:١٠٠٦].

## పదాల విశ్లేషణ

**نَاسًا** 'నాసన్' : పేద ముహాజిర్లు

**أَوْ لَيْسَ** 'అవ లైస' : అలా కాదా?

**الدُّثُوْرُ** 'అద్దుసూర్ (బహు) : (ఏక) 'దసుర్' : دَثُوْرٌ ధనము, డబ్బులు

**وِزْرٌ** 'విజ్రున్' : పాపము, భారము.

**فُضُوْلُ أَمْوَالُهُمْ** 'ఫుజూలు అమ్వాలుహుమ్' : వారికి సరిపడిన తరువాత మిగిలివున్న ధనము.

## అనువాదం

హజ్రత్ అబూజర్ (رضي الله عنه) గారు చేసిన కథనం: సహాబాల్లో కొంత మంది దైవ ప్రవక్త (صلى الله عليه وسلم) దగ్గరికి వచ్చి "దైవ ప్రవక్తా ! ధనంతులు పుణ్యంలో మమ్మల్ని మించిపోయారు. వాళ్ళు కూడ మాలాగే నమాజు చేస్తారు. మాలాగే ఉపవాసాలు పాటిస్తారు. అయితే వాళ్ళు తమ మిగులుధనం నుంచి సదఖాలు (దానధర్మాలు) చేస్తారు. (ఆ విధంగా మాకంటే ఎక్కువగా పుణ్యాన్ని సంపాదించ గలుగుతున్నారు. మాకు ఆ అవకాశం లేదు అని విన్నవించుకున్నారు). దానికి ఆయన సదఖాలు చేయటం కోసం అల్లాహ్ మీకు కూడా వేరే మార్గాలను సూచించాడే? నిస్సందేహంగా సుబ్హానల్లా (అల్లాహ్ పవిత్రుడు), అనడం కూడా ఒక సదఖాయే, అల్లాహు అక్బర్ (అల్లాహ్ అందరికంటే గొప్పవాడు) అనడం కూడా ఒక పుణ్యకార్యమే.

అల్‌హమ్దులిల్లాహ్ (ప్రశంసలన్నీ అల్లాహ్ కొరకే) అనుట కూడ ఒక పుణ్యకార్యమే. లా ఇలాహ ఇల్లల్లాహ్ (అల్లాహ్ తప్ప వేరొక నిజ ఆరాధ్య దేవుడు లేదు) అని పలకటం కూడా ఒక పుణ్యకార్యమే. మంచిని ఆదేశించటం ఒక సత్కార్యం. అలాగే చెడును నిరోధించడమూ ఒక సత్కార్యమే. ఆఖరికి మీరు (మీ భార్యతో) సంభోగించడం కూడా ఒక పుణ్యకార్యమే! అని అన్నారు. ఇది విని వారు (ఆశ్చర్యంతో) ఏమిటి మాలో ఎవరైనా తన లైంగిక కోరికను తీర్చుకుంటే దానిపై కూడ అతనికి పుణ్యం లభిస్తుందా దైవా ప్రవక్తా! అని సందేహపడగా, దానికి ఆయన (صلى الله عليه وسلم) మీరే చెప్పండి. ఆ వ్యక్తి తన కోరికను అధర్మమైన మార్గంలో తీర్చుకుంటే అతని పాలిట అది పాపమా కాదా? (పాపమే). అలాగే అతను ధర్మసమ్మతమైన రీతిలో తన వాంఛను తీర్చుకుంటే అతనికి పుణ్యం లభిస్తుంది" అని విడమరిచి చెప్పారు.

**పుస్తక సూచనలు**

సహీహ్ ముస్లిం- **1006**.
తెలుగు రియాజుస్సాలిహీన్ - 1, పేజి 203, హ120.
(సహీహ్ ముస్లిం, జాకాత్ ప్రకరణం)

## హదీసు ప్రయోజనాలు

1. సత్కార్యాల పట్ల 'సహాబాల' యొక్క ఉత్సాహం తెలియవస్తుంది. వారు మంచి పనుల్లో పోటీపడేవారు.

2. ఇస్లాంలో **'ఇబాదత్'** (ఆరాధన) అనే పదానికి అర్థం విశాలంగావుంది.

3. 'సదఖా' అనేది కేవలం ధనముకే పరిమితముకాదు. కొన్ని సందర్భాల్లో అది వేరే వాటికి ఎక్కువ చెందుతుంది.

4. అల్లాహ్ సామీప్యాన్ని చేరుకునే ప్రతి వాఖ్యము 'సదఖా' అవుతుంది. ఉదా: 'సుబ్‌హానల్లాహ్, అల్‌హమ్దులిల్లాహ్, లా ఇలాహ ఇల్లల్లాహ్, మంచిని ఆదేశించటం, చెడును నిరోధించం కూడ సదఖా అవుతుంది.

5. ధర్మ విషయాల్లో **'ఉలమాల'** వైపు మరలాలి (అడిగి తెలుసుకోవాలి). ఆదేశించబడి యున్న విషయాల్లో స్పష్టత తీసుకోవాలి. దీనికి ఆధారం: 'ఏమిటి మాలో ఎవరైనా తన లైంగిక కోరికను తీర్చుకుంటే దానిపై కూడ అతనికి పుణ్యం లభిస్తుందా'?.

6. ఒక ఉపమానాన్ని పోలిన భిన్నమైన ఉపమానాన్ని తీసుకోవచ్చు అనేది నిరూపించ బడింది. దేనికంటే ధర్మసమ్మతమైన (హలాల్) మార్గములో కోరికను తీర్చుకునప్పుడు పుణ్యము లభించినట్లే, **'హరాం'** (నిషిద్ధమైన) మార్గములో కోరికతీర్చుకున్నప్పుడు పాపము లభిస్తుందని ప్రవక్త (ﷺ) పోలిక ఇచ్చారు.

7. సత్కార్యాలు మరియు దానధర్మాలు రెండింటినీ నెరవేర్చే ధనవంతుడి యొక్క ప్రాముఖ్యత తెలుస్తుంది.

8. వ్యభిచారము 'హరాం' చేయబడింది.

9. 'హలాల్' తో హత్తుకుపోవాలి. 'హరాం'తో అక్కరలేకుండా వుండాలి. అప్పుడు అది అల్లాహ్ సామీప్యాన్ని చేరుకుంటుంది. దీనికి ఆధారం: 'ఆఖరికి మీరు (మీ భార్యతో) సంభోగించడం కూడా ఒక పుణ్యకార్యమే!'

* * *